క్లుప్తంగా

అలుగు మరమ్మతులకు నిధులు మంజూరు

సాక్షి ఎఫెక్ట్..

చిలుకూరు : మండలంలోని బేతవోలు వీర్లదేవి చెరువు అలుగు మరమ్మతులకు ఇరిగేషన్ శాఖ నుంచి రూ.3లక్షల నిధులు మంజూరయ్యాయి. భూ ఆక్రమణదారులు చెరువుఅలుగును ఇటీవల ధ్వంసం చేయడంతో చెరువు నీరు వృథాగా పోతుందని ఇటీవల సాక్షిలో ప్రచురించగా అందుకు స్పందించిన సంబంధిత అధికారులు అలుగు మరమ్మతులకు వెంటనే నిధులు మంజురు చేశారు. ఈ నిధులకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, రెండు రోజుల్లో పనులు ప్రారంభించనున్నట్లు ఇరిగేషన్ ఏఈ మానస ఆదివారం తెలిపారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు పంపిణీ చేసిన క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల గ్రామానికి చెందిన దివ్యాంగ దంపతులు శైలజ-కరుణాకర్‌లకు లయన్స్‌క్లబ్ మాజీ కార్యదర్శి రాచకొండ రాంమోహన్‌రావు సమకూర్చిన నిత్యావసర సరుకులను ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సమాజ సేవలో ముందుంటుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, లయన్స్ క్లబ్ కార్యదర్శి రామస్వామి, సభ్యులు సీతారాంరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, రంగారెడ్డి, సత్యనారాయణ, శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, యూసుఫ్, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

ల్యాప్‌టాప్ బహూకరణ



నవీన్‌కు ల్యాప్‌టాప్ అందజేస్తున్న సభ్యులు

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న పేద విద్యార్థి కోదాటి నవీన్‌కు ఆ గ్రామ యువతరం సభ్యులు దాతల సహకారంతో ల్యాప్‌టాప్‌ను ఆదివారం బహూకరించారు. ఈ సందర్భంగా యువతరం సభ్యులు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన పేద విద్యార్థి నవీన్ ల్యాప్‌టాప్ లేదని ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో దాతల సహకారంతో అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పెంచికల్‌దిన్న యువతరం సభ్యులు జిడిమెట్ల రవి, వల్లంశట్ల అరుణమ్మ, భార్గవ, సైదులు, శ్రీధర్, లక్ష్మీనర్సు, సురేష్, నరేష్, వెంకన్న, రామకృష్ణ తదితరులున్నారు.

శివాలయం అభివృద్ధికి సహకరించాలి



శివాలయం చైర్మన్‌ను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : శివాలయం అభివృద్ధికి అందరూ సహకరించాలని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు వల్లపుదాసు కృష్ణగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయం వద్ద తాటి, ఈత చెట్ల పంపకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్ల పంపకంపై చర్చించిన అనంతరం శివాలయ కమిటీ చైర్మన్ బెల్లంకొండ అమర్‌గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పెద్దగౌడలు బి.చిరంజీవి, టి.ఉపేందర్, ఎస్.రామ్మూర్తి, ఐ.ప్రభాకర్, గౌడ యువజన సంఘం సభ్యులు, గీత కార్మికులు, గౌడ్‌లు తదితరులు పాల్గొన్నారు.

జీఓ 46ను రద్దు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన శక్తి సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ

మఠంపల్లి : తెలంగాణ ప్రభుత్వం పోలీస్ ఉద్యోగాల నియామకంలో తెచ్చిన జీఓ 46 గిరిజన నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని, వెంటనే ఆ జీఓను రద్దుచేసి తిరిగి నోటిఫికేషన్‌లు ఇవ్వాలని తెలంగాణ గిరిజన శక్తి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ధరావత్ బాలకృష్ణ డిమాండు చేశారు. తెలంగాణ ప్రభుత్వం అన్యాయంగా తెచ్చిన జీఓ 46తో గిరిజన నిరుద్యోగులు పరీక్షలో అర్హత మార్కులు సాధించినప్పటికీ ఉద్యోగాలు రాలేదన్నారు. దీంతో సుమారు 20మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ప్రభుత్వం వెంటనే ఆ కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. అనంతరం హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో గిరిజన శక్తి ఆధ్వర్యంలో జరుగుతున్న ట్రైబల్ డిక్లరేషన్ సదస్సుకు తరలివెళ్లారు. కార్యక్రమంలో రాంబాబు, సైదా, కృష్ణ, సైదులు, కాంతారావు, రమేష్, సేవ్యా, సాయికుమార్, సైదానాయక్, బాలునాయక్ ఉన్నారు.

పల్లెల్లో.. చిట్టడవులు



రెడ్లకుంటలో బృహత్ ప్రకృతి వనం



అడవిని తలపిస్తున్న బృహత్ ప్రకృతివనం

- రెడ్లకుంటలో 14ఎకరాల్లో ఏర్పాటు చేసిన బృహత్ ప్రకృతివనం
- 40రకాల మొక్కల పెంపకం
- సర్పంచ్ ప్రత్యేక పర్యవేక్షణ
- అధికారులు, దాతల సహకారంతో నిర్వహణ

కోదాడరూరల్ : పల్లెల్లో గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బృహత్ పల్లెప్రకృతి వనాలు ప్రస్తుతం చిట్టడవులను తలపిస్తున్నాయి. సూర్యాపేట జిల్లాలో మొదటిసారి పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని చేపట్టిన మండల పరిధిలోని రెడ్లకుంట బృహత్ ప్రకృతివనం నేడు హైలెట్‌గా నిలుస్తుంది. ప్రస్తుతం 25వేల మొక్కలతో ఆ ప్రకృతి వనం చిట్టడవిని తలపిస్తుంది. సీఎం కేసీఆర్ మండలానికో 10ఎకరాల్లో స్థలాన్ని గుర్తించి పలు రకాల మొక్కలు నాటి దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా బృహత్‌ప్రకృతి వనాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో కలెక్టర్ మండలంలోని రెడ్లకుంటను పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుని ఎంపిక చేశారు.

పైలెట్ ప్రాజెక్ట్‌గా రెడ్లకుంట ఎంపిక..

మండలంలోని రెడ్లకుంటలో ఒకే చోట 14ఎకరాలకు పైగా స్థలం ఉండటంతో జిల్లాల్లో ఈ గ్రామంలో ఏర్పాటు చేసే బృహత్ ప్రకృతివనాన్ని అప్పటి కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేశారు. ఆ తర్వాత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్థానిక సర్పంచ్, అధికారులతో కలిసి పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ గత ఏడాది ఆగస్టు 4న పనులను ప్రారంభించారు.

14ఎకరాల్లో 40రకాల 23వేల మొక్కల పెంపకం..

గ్రామంలో పల్లెప్రకృతి వనం పనులు ప్రారంభమైన తర్వాత స్థానిక సర్పంచ్, స్థానిక దాతలు, ప్రజాప్రతినిధులు, పరిశ్రమల వారి సహకారంతో 10ఎకరాల్లో 40రకాలకు చెందిన 23వేల వివిధ రకాల మొక్కలు నాటించారు. వాటిలో కలప, పండ్లు, ఔషధ, శ్రీగంధం, ఎర్రచందనం, మలబారు వేప, మద్ది, మర్రి, రావి, టేకు, అడవి తంగేడు, మామిడి, కొబ్బరి, నేరేడు, నిమ్మ, దానిమ్మ, బత్తాయి, ఉసిరి, బాదం, పనస వంటి మొక్కలను నాటారు. ఈ ఏడాది మరో 5వేల మొక్కలు నాటేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. అయితే నాటిన మొక్కల సంరక్షణకు 14ఎకరాల చుట్టూ పెన్సింగ్‌తో పాటు బోర్ వేసి డ్రిప్ ఏర్పాటు చేయడంతో సంవత్సరం లోపే నాటిన మొక్కలు ఏపుగా పెరిగి చిట్టడవిని తలపిస్తున్నాయి. ఇక 8గుంటల్లో కుంటను తవ్వి చేపలు పెంచేందుకు కూడా ప్రతిపాదనలు తయారు చేశారు. మరో ఐదేళ్ల తర్వాత ఈ ప్రకృతి వనం నుంచి ఫలాలు, కలప, చేపలతో గ్రామపంచాయతీకి కొంత ఆదాయం సమకూరనుందని సర్పంచ్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మరో 5వేల మొక్కలు నాటుతున్నాం..



బృహత్ ప్రకృతివనంలో ఇప్పటికీ 25వేలపైగా మొక్కలను నాటాము. ఈ ఏడాది మరో ఐదు వేల మొక్కలను నాటుతున్నాం. ప్రకృతి వనం అభివృద్ధికి అధికారులు, దాతలు సహకరించారు. దీంతో నాటిన మొక్కల సంరక్షణకు ఇబ్బందిలేకుండా ముందుకుసాగాం. మరో పదేళ్లల్లో ఈ వనం నుంచి దాదాపుగా పండ్లు, టేకు, శ్రీగంధం, మలబారువేప వంటి కలపతో రూ.కోటి వరకు ఆదాయం వస్తుందని ఆశిస్తున్నాం.

– సాధినేని లీలాఅప్పారావు, సర్పంచ్, రెడ్లకుంట

బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి

- ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని రామ్‌చంద్రానగర్‌లో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించి, సంక్షేమ ఫలాలు పొందాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఓట్లు కోసం ఓట్లు అడుక్కోవడానికి చాలా మంది వస్తారని మీరే ఆలోచన చేసి అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. అనంతరం స్పోర్ట్స్ కిట్లును, బతుకమ్మ చీరలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య, పీఆర్ ఏఈ లక్ష్మారెడ్డి, సర్పంచ్ పాయిలీ రమేష్, ఉపసర్పంచ్ సంధ్యారాణి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కోదాడ : పదవులు పొందిన వారు అందరికి అందుబాటులో ఉంటూ బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కోదాడ బీఆర్‌ఎస్ లీగల్ సెల్ అధికార ప్రతినిధిగా పట్టణానికి చెందిన న్యాయవాది యడవల్లి వెంకటేశ్వర్లును ఆయన నియమించి నియమాక పత్రం అందజేశారు. సహాయ అధికార ప్రతినిధులుగా సెగ్గం వెంకటాచలం, షేక్ నాగుల్‌పాషాను నియమించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలి

మునగాల : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు ప్రతికార్యకర్త కృషి చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్ కోరారు. ఆదివారం మండలంలోని వెంకట్రాంపురం, నేలమర్రి, గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి గ్రామాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు తొగరు సీతారాములు, కందిబండ సత్యనారాయణ, నల్లపాటి శ్రీనివాస్, యుగంధర్‌రెడ్డి, గోపిరెడ్డి నాగిరెడ్డి, దొంగరి శ్రీనివాస్, కొండపల్లి విజయమ్మ, బుచ్చమ్మ, టీఆర్‌ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు పాషా, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు దళితబంధు అందించాలి



మునగాల : బరాఖత్‌గూడెంలో ఆందోళన చేస్తున్న దళితులు

మునగాల : అర్హులకు దళిత బంధు అందించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామస్తులు ఆదివారం గ్రామంలోని జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గ్రామసర్పంచ్ తనకు అనుకూలంగా ఉండే 11మంది వ్యక్తులకు దళితబంధును కేటాయించినట్లు ఆరోపించారు. మాలాంటి పేద కుటుంబాలకు దళితబంధు కేటాయించకపోవడం సమంజసం కాదని వాపోయారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చొరవ తీసుకొని అర్హులకు దళితబంధు యూనిట్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన దళితులు జిల్లేపల్లి దుర్గాప్రసాద్, పోకల నాగయ్య, జిల్లేపల్లి సంధ్య, యాంపంగి సావిత్రమ్మ, యాంపంగి మరియమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అనర్హులకు దళితబంధు ఇచ్చారని రాస్తారోకో

గరిడేపల్లి : అనర్హులకు దళిత బంధు ఇవ్వడాన్ని నిరసిస్తూ మండల పరిధిలోని తాళ్లమల్కాపురంలో ఆదివారం దళితులు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మండవ వెంకటేశ్వర్లు ధర్నానుద్దేశించి మాట్లాడారు. దళిత బంధు రాబందుల పథకంలా మారిందని ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో వట్టికూటి బాబు, అంజయ్య, లింగయ్య, శేషయ్య, ధనమూర్తి, సాలయ్య, రాంబాబు, వెంకటేశ్వర్లు, సైదులు, పీటర్, వీరస్వామి, సుధాకర్, అబ్బి, జానయ్య, సాయి, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాయినిగూడెంలో..

మండల పరిధిలోని రాయినిగూడెంలో దళితబంధు పథకం కొంత మందికే ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆదివారం దళితులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని దళితులందరికీ దళిత బంధు వర్తింపజేయాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో నిరుపేదలు పేదలుగా మిగిలిపోతున్నారని అన్నారు. అర్హులకు ఇవ్వకుండా అనర్హులకు దళితబంధు వర్తింపజేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంపూర్ణ, రాంబాబు, మౌనిక, సైదమ్మ, మైసమ్మ, రమణ, వీరకుమారి, తిరుపమ్మ, బుజ్జమ్మ, కామేశ్వరమ్మ, నాగమణి, ధనమ్మ, బుజ్జమ్మ, శైలజ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల వంటావార్పు



కోదాడరూరల్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట వంటావార్పు చేస్తున్న కార్మికులు



మఠంపల్లి : దీక్షలో పాల్గొన్న నాయకులు, కార్మికులు

కోదాడరూరల్ : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు, కార్మికులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివారం వంటావార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఏకలక్ష్మి, ఉపాధ్యక్షురాలు నర్సింగోజు గీత మాట్లాడారు. పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలని, ప్రతినెలా బిల్లులను చెల్లించాని, పీఎఫ్, ఈఎస్ఐ కార్డులు, కాటన్ డ్రెస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో అన్నపూర్ణ, తిరపతమ్మ, నాగమణి, పుష్ప, బుజ్జి, ఫాతిమా, పద్మ, కుసుమ ఉన్నారు.

కొనసాగుతున్న దీక్ష

మఠంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 11వరోజు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, వేతనాలు పెంచి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మాళోతు బాలునాయక్, సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రస్మియా, నాయకులు పాడిశెట్టి రాము, యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శాంతాకుమారి, ధనమ్మ, లచ్చీరాం, గోవిందమ్మ, సాలమ్మ, సత్యవతి, పద్మ, లక్ష్మి, భద్రమ్మ, శాంతి, నాగమణి, రాజ్యలక్ష్మి, పద్మ, సౌమ్య, జానీబేగం, పుష్ప, సువార్త, భద్రమ్మ, సీత పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అధికారులు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి అనిత, మండల వ్యవసాయ విస్తరణాధికారులు పిల్లుట్ల భవన్, శ్రావ్య పాల్గొని మాట్లాడారు. ఆయిల్ పామ్ మొక్కను ఒక్కసారి నాటితే రైతుకు 30ఏళ్ల పాటు లాభసాటి దిగుబడి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలను అందజేస్తుందని, ఏడాది పొడవునా నీటి సౌకర్యం ఏర్పాటు చేసుకుని ఆయిల్ పామ్ తోటలను సాగుచేసుకుని అధిక లాభాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పఠాన్‌జానిబీ, ఉపసర్పంచ్ శ్రీనివాసరెడ్డి, హఫీజ్‌ఖాన్, సాముల పుల్లారెడ్డి, సల్వాది సీతారామయ్య, ఖరీమ్, వెంకటరెడ్డి, పతంజలి ఆయిల్ పామ్ సీడ్ కంపెనీ సూపర్‌వైజర్ బాలె బోయిన రవిగౌడ్, రైతులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలు



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరాములు

మునగాల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బుర్రి శ్రీరాములు అన్నారు. ఆదివారం మండలంలోని కలకోవలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు కుంభజడ వెంకటకోటమ్మ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ రాజకీయ విలువలను దిగజారుస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం బీజేపీతో ఒప్పందం చేసుకొని విధానాలు లేని పద్ధతిలో రాజకీయాలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. అవినీతి అరాచకాలను పెంచి పోషిస్తూ ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెడుతూ రాజకీయ విలువలను దిగజారుస్తుందని అన్నారు. సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు చందా చంద్రయ్య, అనంతు గుర్వయ్య, షేక్ సైదా, మండవ వెంకటాద్రి, సురభి వెంకటనారాయణ, పాతకొట్ల లింగయ్య, కొంపెల్లి లింగయ్య, గన్నా వెంకటేశ్వరరావు, మండవ లింగయ్య, మండవ వెంకట్రావమ్మ, పార్వతమ్మ, రేణుక పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ ఎంసీపీఐ(యూ) ఎమ్మెల్యే అభ్యర్థిగా సైదమ్మ



నేరేడుచర్ల : హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఎల్ఎఫ్ బలపరిచిన ఎంసీపీఐ(యూ) నాయకురాలు వస్కుల సైదమ్మను ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సైదమ్మ మాట్లాడారు. నియోజకవర్గంలో పేదల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాబోయో ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట పార్టీ నాయకులు వస్కుల మట్టయ్య, సుకన్య, కళావతి, విశాలాంధ్ర, పుష్ప, మౌనిక, మరియమ్మ తదితరులున్నారు.

కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



సమ్మెలో మాట్లాడుతున్న సోమయ్యగౌడ్

గరిడేపల్లి : మధ్యాహ్న భోజన, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలక సోమయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన, ఆశా వర్కర్ల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాలల్లో భోజనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18వేలు ఇవ్వడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌కె యాకూబ్, ఉమా, భవానీ, సైదమ్మ, సుజాత, లక్ష్మి, జయమ్మ, నాగమణి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



హుజూర్‌నగర్‌రూరల్ : ఉద్యోగాలు సాధించిన యువతను సన్మానిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్



నడిగూడెం : ఉద్యోగాలు సాధించిన యువకులతో కోచ్ నాగేశ్వర్‌రావు

హుజూర్‌నగర్‌రూరల్ : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దేశగాని సాంబశివగౌడ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బూరుగడ్డలో కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులను ఆయన సన్మానించి మాట్లాడారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు చెందిన 11మంది యువత ఒకేసారి ఉద్యోగం సాధించడం గ్రామానికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లగాని సుబ్బుగౌడ్, గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యరగని కిరణ్‌కుమార్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని కరక్కాయలగూడెంలో పోలీస్ శాఖతో పాటు విద్యుత్ శాఖలో జూనియర్ లైన్‌మెన్, ప్రొహిబిషన్ శాఖలో ఉద్యోగం సాధించిన ఐదుగురు అభ్యర్థులను జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి గ్రామ సర్పంచ్ కీత జయమ్మధనమూర్తితో కలిసి ఘనంగా సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, ఉపసర్పంచ్ చింతకుంట్ల కల్పనలక్ష్మీనారాయణ, ఏఎంసీ మాజీ చైర్మన్ కస్తాల కోటమ్మరామయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కీత కృష్ణమోహన్, వీరబాబు, విజయరవి, అప్పారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు నడిగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు యువతకు స్వచ్ఛందంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో కోచ్ ఇచ్చారు. దీంతో నలుగురు అభ్యర్థులు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. ఆదివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కోచ్ పల్లపు నాగేశ్వరావు ఎంపికై న అభ్యర్థులను అభినందించి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాంబాబు, శివకృష్ణారెడ్డి, శ్రీకాంత్, శంకర్‌నాయక్ పాల్గొన్నారు. అనంతరం యువకులు కోచ్ నాగేశ్వరావును సన్మానించారు.

ఆర్థికసాయం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన పోయిల కరుణ కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. దీంతో భజన బృందం సేకరించిన రూ 32,800ల నగదును ఆదివారం ఆమెకు ఆర్థికసాయంగా అందజేశారు. కార్యక్రమంలో బాచిమంచి కొండయ్య, చప్పిడి భిక్షం, బి.బాబురావు, ఎం.వెంకటేశ్వర్లు, ఎం.నాగేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

కోదాడ : అసెంబ్లీ ఎన్నికల కోడ్ వచ్చే లోపే ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గడిచిన ఏడు సంవత్సరాలుగా సీపీఎస్ రద్దు చేయాలని ఉద్యోగులు శాంతియుతంగా ఉద్యమాలు చేస్తు న్నా ప్రభుత్వం సమస్య పరిష్కరించకపోవడం అన్యాయమన్నారు. ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాల న్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీలు పరిధికి మించి వైద్యం చేయొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న భుజంగరావు

హుజూర్‌నగర్ : గ్రామాల్లో ఆర్‌ఎంపీ, పీఎంపీలు పరిధికి మించి వైద్యం చేయొద్దని ఆర్‌ఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు భుజంగరావు అన్నారు. ఆదివారం పట్టణ, మండల రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్‌ఎంపీ, పీఎంపీలు వైద్య ఆరోగ్యశాఖ నియమ నిబంధనలను పాటించాలని, పేద ప్రజలకు వైద్య సహాయ సహకారాలు అందించాలని ఆయన అన్నారు. అనంతరం సంఘ సభ్యులకు ఇన్సురెన్స్, గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మన్సూర్ అలీ, బాబు, రవిబాబు, షంషుద్దీన్, రాంబాబు, మధు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శ్రీను, మీరా, బ్రహ్మం, అమీనా తదితరులు పాల్గొన్నారు.

కాంపోజిట్ సిలిండర్లను ఉపయోగించుకోవాలి



కాంపోజిట్ సిలిండర్లను పంపిణీ చేస్తున్న సేల్స్ ఆఫీసర్ అంకుర్

హుజూర్‌నగర్ : ప్రమాదరహిత కాంపోజిట్ సిలిండర్లను గ్యాస్ వినియోగదారులు ఉపయోగించుకోవాలని ఇండేన్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్ అంకుర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ వాసుదేవ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో నూతనంగా వచ్చిన 10కేజీల కాంపోజిట్ సిలిండర్లను వినియోగదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వినియోగంలో ఉన్న స్టీల్ బాడీ సిలిండర్లతో పోల్చుకుంటే ఈ నూతన కాంపోజిట్ సిలిండర్లు 50శాతం తేలికైనవని అన్నారు. సిలిండర్‌లో గ్యాస్ ఎంత శాతం ఉందో అంచనా వేయవచ్చని, అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు తక్కువ అని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ కవిత లక్ష్మీనారాయణ, వినియోగదారులు పాల్గొన్నారు.

'కేసీఆర్ బూటకపు మాటలతో ప్రజలు అయోమయం'

మునగాల : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పలు పథకాలపై చెప్పే బూటకపు మాటలు నమ్మి ప్రజలు అయోమయానికి గురువుతున్నారని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడి 9ఏళ్లు గడిచినా ఇప్పటికీ డబుల్ బెడ్‌రూమ్ ఏ గ్రామానికి కూడా రాలేదన్నారు. గృహలక్ష్మి పథకానికి గ్రామాల్లో 20నుంచి 30మందిని ఎంపిక చేసి అనర్హులకు ఇళ్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో పోలంపల్లి సుధాకర్‌గౌడ్, కిరణ్, రాంబాబు, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వారం వాసికి డాక్టరేట్



పాలూరి అంజయ్య

గరిడేపల్లి: మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన పాలూరి అంజయ్యకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. రసాయన శాస్త్రంలో సిల్వర్ గోల్డ్ అండ్ పెల్లాడియం నానో మెటీరియల్స్‌పై ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్ ఆధ్వర్యంలో చేసిన పరిశోధనలకు డాక్టరేట్ లభించింది. అంజయ్య హైదరాబాద్‌లోని శ్రీ ఇందు ఇంజనీరింగ్ నల్లమల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, చైతన్య జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేశాడు. ప్రస్తుతం నారాయణ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చిలుకూరు : మండలంలోని రామాపురం గ్రామంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు రూ.9లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను ఆదివారం వైస్ ఎంపీపీ జనపనేని జానకీకృష్ణారావు, గ్రామ సర్పంచ్ మీసాల గంగాలింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పనులను త్వరితగతిన నాణ్యతగా పూర్తి చేయాలని అన్నారు. గ్రామాభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కీత వెంకటేశ్వర్లు, నాయకులు రాయభారపు వెంకటేశ్వర్లు, వేమూరి శ్రీనివాస్‌రావు, హస్సు, నాగేశ్వరరావు, లక్ష్మణ్, సత్యనారాయణ, వెంకయ్య, వీరయ్య, పాపారావు, సత్యం, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని బండపాలెం 3వ వార్డులో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు రూ.4లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్ సామినేని నరేష్, కనగాల రాధాకృష్ణ ఆదివారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. మిగతా నిధులు మంజూరు చేయించి మిగిలిన పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసెంబ్లీ సోషల్‌మీడియా కోఆర్డినేటర్ షేక్.జానీ, షేక్.మౌలానా, ఖాసీం, సామినేని వెంకటేశ్వర్లు, వెన్నబోయిన సూరయ్య, దంతాల వెంకటేశ్వర్లు, జిన్ను, చిన్న వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.